ASSOCHAM IN THE NEWS

**ANDHRAJYOTHY (Hyderabad)** **January 31, 2015**

# ఎంఎస్ఎంఇల కోసం వర్చువల్ సెంటర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఇ) కంపెనీల కోసం పరిశ్రమల సమాఖ్య అసోచామ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) సంయుక్తంగా వర్చువల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాయి. శుక్రవారం నాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో అసోచామ్ సెక్రటరీ జనరల్ డిఎస్ రావత్, ఐసిఎఐ ప్రెసిడెంట్ ఎఎస్ దుర్గా ప్రసాద్ ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతర్జాతీయ ఆర్ అండ్ డి సెంటర్లతో అనుసంధానం, పరిశ్రమ, అకాడమీలతో అనుసంధానం, స్కిల్ అప్‌గ్రేడేషన్ వంటి అంశాల్లో ఎంఎస్ఎంఇ ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వర్చువల్ సెంటర్ తీరుస్తుందని డిఎస్ రావత్ తెలిపారు. ఎస్ఎంఇలు ఎవరైనా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకుంటే నిపుణులతో వారికి సలహాలు ఇప్పించటమే కాకుండా పరిష్కారానికి చొరవ తీసుకోనున్నట్లు చెప్పారు. 3 కోట్ల మంది ఎంఎస్ఎంఇలను చేరుకోవటంతో పాటు కనీసం 50 వేల ఎంఎస్ఎంఇ యూనిట్లను ఎడ్యుకేట్ చేయాలనేది తమ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.